వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 15 ఫిబ్రవరి 2025



## దాడిని ఖండిస్తూ విధులు బహిష్కరణ

హుజురాబాద్ ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): హైదరాబాద్‌లో మహిళా న్యాయమూర్తిపై ఓ నేరస్థుడు బహిరంగ కోర్టులో దాడి చేయడాన్ని హుజురాబాద్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం విధులను బహిష్కరించారు.గురువారం కేసు విచారణ జరుపుతున్న ఎల్ బి నగర్ సెషన్స్ జడ్జిపై నిందితుడు చేసిన దాడిని న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు.కరడుగట్టిన నేరస్తుల కేసులు నిత్యం విచారించే జ్యుడీషియల్ అధికారుల భద్రత కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి గురైన మహిళా న్యాయమూర్తి ఇటీవలే హత్యాయత్నం కేసులో ఆ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. అదే వ్యక్తి యొక్క ఇతర క్రిమినల్ కేసును విచారిస్తున్నప్పుడు, ముద్దాయి ఆకస్మాత్తుగా బహిరంగ కోర్టులో ఆ మహిళా జడ్జిపై దాడి చేసి, అతనిని శిక్షించినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని న్యాయమూర్తిని,ఆమె కుటుంబ సభ్యులను బెదిరించడం చాలా అమానుషమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, న్యాయవాదులు ముక్కెర రాజు, మంచికట్ల శ్రీనివాస్, భానుకిరణ్, గోపు సమ్మిరెడ్డి,ఆకుల శ్రీనివాస్, కేశబోయిన అశోక్, పిట్టల రాజేశ్, రాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక ముఖ్యకార్యకర్తల సమావేశం

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 14: ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మండల ఇన్చార్జిలు శరత్ రెడ్డి పరశురాములు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉమ్మడి కరీంనగర్ – నిజామాబాద్ – అదిలాబాద్ – మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య ను గెల్పించటానికి చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి వివరించి, కార్యకర్తలతో పట్టభద్రుల అభ్యర్థి అంజి రెడ్డి కి మరియు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేలా కార్యాచరణ రూపుదిద్దుకోవాలని, కార్యకర్తలకు దిశా నిర్దేశం నాయకులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దుల బుగ్గారెడ్డి, కోనేటి సాయిలు, నంది నరేష్, బంధారపు లక్ష్మారెడ్డి కృష్ణ హరి, ప్రదీప్ రెడ్డి, కిరణ్ నాయక్, రవి నాయక్, బొమ్మాడి స్వామి, వంగల రాజు, మేడిశెట్టి లక్ష్మణ్, శ్రీశైలం, ప్రకాష్, ప్రశాంత్, బాలయ్య, రేపాక రామచంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చందుపట్ల రామ్ రెడ్డి, సత్యం రెడ్డి, ఎలేందర్, మహేష్, బాబు, బాలా గౌడ్, దయాకర్, కిషన్ రెడ్డి, శ్రీనివాస్, రవి, వేణు రెడ్డి, మల్లయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నాయిని రజిత

**తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నాయిని రజిత**



వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 15 హుస్నాబాద్ ప్రతినిధిబీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నాయిని రజిత మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆమెను నియామకం చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదులోని గాంధీ భవన్ లో ఈరోజు నియామక పత్రం అందజేశారు. అనంతరం నాయిని రజిత మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో మహిళా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. నాయిని రజిత రాష్ట్రస్థాయిలో బాధ్యత చేపట్టడం వల్ల హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య.

కోదాడ : ఫిబ్రవరి14 (వాయిస్ టుడే ప్రతినిధి) న్యాయవస్థలో భాగమైన న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులపై కూడా దాడి జరగటం దారుణమని, న్యాయమూర్తులపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కె మూర్తి అన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం న్యాయమూర్తి పై నిందితుడి దాడిని నిరసిస్తూ శుక్రవారం కోదాడ పట్టణంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గౌరవప్రదమైన న్యాయవ్యవస్థలో గతంలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని, ఇప్పుడు న్యాయమూర్తులపై దాడులు జరగటం విచారకరమన్నారు. న్యాయవాదులపై న్యాయమూర్తి పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి వాటిని అమలు చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, కార్యవర్గం కోడూరు వెంకటేశ్వరరావు, హేమలత, ధనలక్ష్మి, దొడ్డా శ్రీధర్, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, ఎం వి ఎస్ శాస్త్రి, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, రాజన్న, మంగయ్య గౌడ్, ఉయ్యాల నరసయ్య, అబ్దుల్ రహీమ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరి జలాలకు పూజలు



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 14: ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామ సమీపంలో తొమ్మిదవ ప్యాకేజీ కెనాల్ ద్వారా వస్తున్న గోదావరి జలాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ తొమ్మిదవ ప్యాకేజీ కెనాల్ ద్వారా మలకపేట రిజర్వాయర్ నుండి గత మూడు రోజులుగా నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. బాకుర్ పల్లె తండా వరకు చేరుకున్న ఈ నీటిని రైతులు వ్యవసాయ పొలాలకు వినియోగించుకొని పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు చేసిన ప్రయత్నం ఫలించి సుమారు 500 ఎకరాలలో వరి పంటను కాపాడడం జరుగుతుందన్నారు. సాగునీటిపారుదల ఈఈ కిషోర్ తో మాట్లాడగా ఈరోజు నీటిని నిలిపివేయడం జరిగిందని దేవుని గుట్ట తండ దగ్గర జెసిపి పనులకు ఆటంకం అవడం మూలంగా నీటిని నిలిపివేశామని ఆ పనిని నీటిపారుదల శాఖ ఏఈ వెంకట్ రెడ్డి చేయిస్తున్నారని చెప్పడం జరిగిందన్నారు. ఇదే రోజు సాయంత్రం మలకపేట రిజర్వాయర్ దగ్గర షట్టర్ లేపి నీటిని విడుదల చేస్తామని అన్నారని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సాగునీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి మధ్య మానేరు నుండి 0.5 టిఎంసిల నీటిని మల్కపేట రిజర్వాయర్ కు పంపింగ్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అని అన్నారు. సంవత్సర కాలంలో 9వ ప్యాకేజీ కాలువ ద్వారా ఎగువమనేరుకు నీరంధించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి రైతులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు శ్రీరామ్ సాగర్ నుండి మధ్య మానేరు ద్వారా మలకపేట రిజర్వాయర్ కు నీటిని తరలించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్లు మిండేటి శ్రీనివాస్, నారాయణ రెడ్డి, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్, సూడిద రాజేందర్, నాయకులు మేడిపల్లి దేవానంద్, ముక్క శంకర్, చెన్ని బాబు, మల్లారెడ్డి బండారి బాల్ రెడ్డి, గంగయ్య, రోడ్ద రామచంద్రం, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, బాలు యాదవ్, రమేష్, ఎల్లా గౌడ్, హైమద్, సోనవేని రాజయ్య, సురేష్, వెంకటరెడ్డి, నవీన్ నాయక్, అనవేని రవి, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 14 : (జడ్చర్ల )నవాబ్ పేట్ మండలంలోని కొల్లూరు బిటీ రోడ్డు నుంచి దేపల్లె వరకు 4 కోట్ల 15 లక్షలతో వేస్తున్న బీటీ రోడ్డు పనులకు నేడు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో పైలెట్ ప్రాజెక్టుగా మీ గ్రామం దేపల్లె నీ ఎంపిక చేయడం జరిగిందన్నారు. దాదాపుగా వందకు పైగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించి వారి యొక్క జాబితాను అధికారులు ఫైనల్ చేశారని గుర్తు చేశారు. ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మీ గ్రామానికి 4 కొట్ల 15 లక్షలతో కొల్లూరు నుండి రోడ్డు దేపల్లి వరకు బీటీ రోడ్డు మంజూరు చేసి శుక్రవారం శంకుస్థాపన చేశానని జరిగింది అనంతరం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఎక్కడైనా ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తే మినీ క్రికెట్ స్టేడియాన్ని మండలానికి తీసుకొస్తానని తెలిపారు. మండలంలోని యన్మన్ గండ్ల, చెరువులకు వాకింగ్ ట్రాక్స్ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. నవాబ్ పేట్ మండలం పెద్ద మండలం మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కృషి చేస్తా అని అన్నారు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జయరాం నాయక్, ఎమ్మార్వో శ్రీనివాస్, మండల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 14 : జడ్చర్ల :-నవాబుపేట మండల పరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన అల్లం సుశ్మిత శుక్రవారం తెల్లవారుజామున నుండి ఇంట్లో కనిపించడం లేదని శ్రీలత తండ్రి అల్లం కృష్ణారెడ్డి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు, ఫిర్యాదు మేరకు ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రత్యేక సెలవు పట్ల హర్షం



మిర్యాలగూడ ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి ): సంత్ సేవలాల్ 286వ జయంతి సందర్భంగా బంజారా ఉద్యోగ ఉపాధ్యాయలకు ప్రత్యేక సెలవు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది .కావున బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని,సేవలాల్ మహారాజ్ కృప పొందాలని మనవి.సెలవు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్ సర్ బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



## న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-14(వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా తొమ్మిదవ అదనపు జిల్లా న్యాయమూర్తి హరిషా పై ఓ నిందితుడు చెప్పు తో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది శుక్రవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ న్యాయమూర్తులపై దాడి చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో న్యాయమూర్తులు, న్యాయవాదుల, కోర్టు సిబ్బంది పై దాడులు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చట్టాలతో పాటు, న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్‌తో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఆడేపు పాండు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-14(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణానికి చెందిన ఆడెపు పాండు ను బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శిగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ చేతులు మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన ఆడెపు పాండు మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెనుకబడిన వర్గాల కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.నా ఎన్నికకు సహకరించిన అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కట్టింది మేము ప్రగల్బాలు ఎందుకు?

**పూలు, పూజలతో సంబరాలు చేసుకున్నారు**

**సూటిగా ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ**



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 14: కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది మేమైతే ప్రగల్బాలు పలుకుతున్నారని బీఆర్ఎస్ పార్టీ లీడర్లు సూటిగా ప్రశ్నించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి ఆఫీసులో శుక్రవారం మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరుస కృష్ణ హరి, అందే సుభాష్ కలిసి మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించేందుకు మాజీ సీఎం కేసీఆర్ రూపకల్పన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని అందులో భాగంగానే రూపాయలు 550 కోట్లతో మల్కపేట రిజర్వాయర్ నిర్మాణం చేసి 22 కిలోమీటర్ల గ్రావిటీ 12 కిలోమీటర్ల మేర టర్నల్ ఏర్పాటు చేయడం జరిగిందని అదే కెనాల్ లో నీటిని విడుదల చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ వచ్చి మల్కపేట రిజర్వాయర్‌ను కెసిఆర్ ప్రారంభించలేకపోయారని పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లీడర్లు కాలువల్లో పూలు వేసి పూజలు చేస్తూ సంబరాలు నిర్వహించుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వంలో గ్రామ గ్రామాన గొలుసు కట్టు చెరువులను రిపేరు చేసి అందులోకి కెనాల్ ద్వారా నీరు నిండేలా చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో 3 పవర్ ప్లాంట్ లు నిర్మాణం చేశారని అందులో భాగంగానే యాదాద్రిలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడున్న సర్కార్ రిబ్బన్లు కట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో కట్టినవి ప్రారంభించుకుంటూ వస్తున్నారని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే ప్రజలు కర్రు కాల్చి వాతలు పెడతారని ఎన్నికలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారని ఆరోపించారు. రైతులకు నీరు అందుతుందంటే మాజీ సీఎం కేసీఆర్ పుణ్యమే అని కొనియాడారు. ఈ సమావేశంలో మాజీ ఏం సి చైర్మన్ నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బంధారపు బాల్రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు శీత్యా నాయక్, సీనియర్ నాయకులు మీసం రాజం, ఎనగందుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.